# NFTE - BSNL

(Regd. No.4906)

Andhra pradesh circle branch - Vijayawada -4





**సర్కులర్ నెం.8/2022**

## వేతన సవరణ కోరుతూ బి.యస్.యన్.యల్ ఉద్యోగులు దేశ వ్యాప్త ఆందోళన

దేశవ్యాప్తంగా బి.యస్.యన్.యల్ సంస్థలో వి.ఆర్.ఎస్ అమలు తరువాత కేవలం 63వేలమంది ఎగ్జిక్యూటివ్, నాన్- ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు మిగిలిఉన్నారు. వీరికి 01-01-2017 నుండి వేతన సవరణ జరగాల్సి ఉండగా, అటు ప్రభుత్వంగాని ఇటు మేనేజ్‌మెంటు గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా, 5సం॥లు నుండి కాలయాపన చేయడం జరుగుతుంది. మరొకవైపున సంస్థలో డిపుటేషన్‌పై పనిచేస్తున్న ఐ.టి.యస్. అధికారులకు 7వ వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతన సవరణ జరిపి, బి.యస్.యన్.యల్ సంస్థ నుంచే వేతనాలు చెల్లించటం జరుగుతుంది. (డి.పి.ఐ) డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ గైడ్‌లైన్స్ ప్రకారంగా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు వేతన సవరణ జరగాలంటే, ఆ సంస్థ వరుసగా మూడు సంవత్సరాలు లాభాలను ఆర్జించుతూ, వేతన సవరణ ద్వారా అయ్యే ఖర్చును ఆ సంస్థ భరించే స్తోమతను కల్గి ఉండాలి. ఈ గైడ్‌లైన్స్‌ను అనుసరించి, బి.యస్.యన్.యల్ సంస్థ వరుస నష్టాలను నమోదు చేసుకుంటున్నందున, అందులోని ఉద్యోగుల వేతన సవరణను నిరాకరిస్తూ మేనేజ్‌మెంటు ఉన్నది.

సంస్థ నష్టాలను నమోదు చేసుకోవటానికి, ఉద్యోగులు ఏమాత్రం కారణం కాదని, దానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణం అంటూ, సంస్థలోని ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు అన్నీ కలిసి, ఈక్రింది ఉదాహరణలు తెల్పుతూ వేతన సవరణ కోరుతూ దేశవ్యాప్త ఆంధోళనకు పూనుకోవడం జరిగింది.

1. దేశంలో ప్రవేటు టెలికం కంపెనీలు 2007 సం॥ నుండి 2జి. మొబైల్ సర్వీసులను అందిస్తూ లాభాలను ఆర్జిస్తుంటే, 2012 సం॥ వరకు బి.యస్.యన్.యల్ కు 2జి. సేవలు విస్తరణకు అనుమతులు మంజూరు చేయలేదు. దాని ఫలితంగా 2009-2010సం॥ నుండి కంపెనీ నష్టాలను నమోదు చేసుకోవటం జరిగింది.
2. 2019లో ఉద్యోగులకు వి.ఆర్.ఎస్ స్కీము అమలు సందర్బంగా ప్రభుత్వ హామి మేరకు బి.యస్.యన్.యల్ కు 4జి సర్వీసుల విస్తరణకు అనుమతులు, పరికరాలను ఇవ్వాల్సిఉండగా, ఇప్పటివరకు అలాంటిది జరగలేదు. ఒక వైపు ప్రవేటు టెలికం కంపెనీలు 5జి సర్వీసుల విస్తరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ కారణంగానే సంస్థ లాభాలను ఆర్జించ లేకపోయింది.
3. 2007సం॥లో సమకూర్చుకున్న టెక్నాలజీ పరికరాలతోనే 2012 వరకు సంస్థ సర్వీసులకు నిర్వహించటం జరిగింది. అదనపు పరికరాలను సమకూర్చుకోవటానికి ప్రభుత్వం అనుమతులను నిరాకరించటం జరిగింది. బి.యస్.యన్.యల్ లాభాలను నమోదు చేసుకోలేక పోవటానికి ఇదీ మరొక కారణంగా చెప్పవచ్చు.
4. ప్రభుత్వం యోగాత్మకంగా నిర్వహించే ఇ-గవర్నింగ్ ప్రాజెక్టులకు "నేషన్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్" **(NOFN)** ను బి.యస్.యన్.యల్ ద్వారా నిర్వహిచటం జరుగుతుంది. ప్రభుత్వ విధానాల అమలులో భాగంగా లక్షకు పైగా గ్రామాలకు, ఇంటర్‌నెట్ సేవలను బి.యస్.యన్.యల్. మాత్రమే సమకూర్చుతుంది.

5. ఇలాంటి వ్యతిరేక పరిస్థితులులో  సైతం సంస్థలోని ఉద్యోలందరూ, చిత్తశుద్ధితో, దేశభక్తిలో సంస్థను ఆర్ధికంగా నిలబెట్టడానికి నిరంతరం కృషిచేయటం జరుగుతుంది. కావున డి.పి.ఇ గైడ్‌లైన్స్ బి.యస్.యన్.యల్ సంస్థకు వర్తింపచేయటం ఏమాత్రం తగదని తెలుపుతూ బి.యస్.యన్.యల్ ఉద్యోగులు “వేతన సవరణ 01-01- 2017 నుండి కోరుతూ వరుస ఆంధోళనలకు పూనుకొన్నారు.

**1. 27-05-2012 అన్ని జిల్లా, సర్కిల్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు.**

**2. 14-06-2022న ట్విట్టర్ ప్రచార కార్యక్రమం.**

**3. వేతన సవరణకు మద్దతు కోరుతూ జూన్ నెలలో అందరు యం.పిలకు కేంద్రమంత్రులకు ఆర్జీలు సమర్పించటం.**

**4. 21-06-2022 అన్నిజిల్లాల సర్కిల్ కేంద్ర కార్యాలయాల ముందు నిరసన ధర్నా**

**5. ఢిల్లీ సంచార భవనం ముందు వేల సంఖ్యలో ఉద్యోగులతో నిరసన కార్యక్రమం త్వరలో చేపట్టటం లాంటి కార్యక్రమాలతో ఆంధోళలను AUAB  బ్యానరు క్రింద ఉద్యోగ సంఘాలు నిర్వహిస్తున్నాయి.**

**వేతన సవరణ అంశంతో పాటుగా జె.ఏ.ఓ. / జె.టి.ఓ. క్యాడర్ల ఉద్యోగులకు E2 స్కేలు, యస్.డి.ఇ. /ఎ.ఓ కేడర్ల ఉద్యోగులకు E3 స్కేలు సవరణ జరగాలని, డైరక్టు రిక్రూట్స్‌కు 30% సూపర్ఎన్యూషన్ బెనిఫిట్స్ అమలు చేయాలని తదితర డిమాండ్లను జోడించి ఆంధోళనకు పూనుకొన్నారు.**

భవదీయులు

**(కర్లపూడి అంజయ్య)**

సర్కిల్ కార్యదర్శి

**NFTE- BSNL–A.P.**సర్కిల్

తేది.11-06-2022

విజయవాడ